# ఎం ఎల్ సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీ గెలిపించాలని అఖిల పక్ష నాయకుల ఆత్మీయసమ్మేళనం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే21) మల్లన్న గెలుపులో అందరూ భాగస్వాములు కావాలి అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం క్లబ్ నందు మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్యనాయకులు పట్టభద్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేకునంనేని సాంబశివరావు, ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘు రామ రెడ్డి, ఎమ్మెల్సీఅభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టుభద్రులను కోరారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత పరిపాలన కొనసాగించిందని శాసన సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని ఆ విధంగానే ఇప్పుడు కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించి టి ఆర్ ఎస్ మరోసారి బుద్ధి చెప్పాలని అఖిలపక్ష నాయకులు పట్టుభద్రులను కోరారు సిపిఐ సిపిఎం టీజేఎస్ తదితర నాయకులు మాట్లాడుతూ,తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో హస్తం గుర్తుపై మి అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని నాయకులు కొరారు.





## ఉపాధి కూలీలకు కనీస వేతనం రూ. 600/- ఇవ్వాలి

### మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్

(భద్రాచలం, వాయిస్ టుడే) ఉపాధి పని చేస్తున్న కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ .600/- రూపాయలు ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని, అర్హులైన వారందరికీ ఉపాధి జాబ్ కార్డులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ స్థాయి జనరల్ బాడీ సమావేశం సావిత్రి అధ్యక్షతన చంద్రరావు భవన్ నందు జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనులకు నిధుల కేటాయింపు తగ్గిస్తూ కోత విధిస్తోందని అన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మే నెల మండుటెండలో ఉపాధి కార్మికులు పనిచేస్తున్న సరియైన వేతనాలు రావడం లేదని ఉపాధి కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 12 వేల రూపాయలు పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ కార్యాలయానికి వెళ్లి జాబు కార్డులు లేని కూలీలకు వెంటనే జాబ్ కార్డులు ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, ఉపాధి కూలీలు కోర్స రమణ, కోలా గంగా, ఆది, శ్రీనివాస్, పోసాలు తదితరులు పాల్గొన్నారు..

## వైవాహిక జీవితంలో మనస్పర్థాలకు తావు ఇవ్వకూడదు

### పాస్టర్ సత్యం ఎలసిరి



షాద్ నగర్/ వాయిస్ టుడే /మే 21: వైవాహిక జీవితలో మనస్పర్థాలకు తావు ఇవ్వకూడదని,వైవాహిక జీవితం బలంగా ఉన్నప్పుడే బంధాలు బంధుత్వాలు దృడంగా ఉంటాయని పాస్టర్ సత్యం ఎలసిరి అన్నారు. మంగళవారం నాడు హోటల్ ఎన్ హెచ్ -44 లో ఏర్పాటు చేసిన దైవికమైన వివాహ సదస్సు కు పాస్టర్ సత్యం ఎలసిరి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవికమైన వివాహం గురించి మేము భారత దేశం మొత్తం తిరిగి బోధిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పది భాషలలో మా పుస్తకాలు ప్రచురితం అయ్యాయని అన్నారు. ఈ సమావేశాలకు వచ్చి ఎంతో మంది కుటుంబాలు కట్టుకున్నారని వివరించారు. విడాకులు, సహజీవనం ఉన్నటువంటి రోజుల్లో దైవికమైన వివాహం ఎలా ఉండాలని ప్రజలకు వివరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. భార్య భర్తల మధ్య లో సంబంధాలు దృడంగా ఉండాలంటే వారి మధ్యలో అన్యోన్యత భావం మెరుగుపడాలని అన్నారు. భార్య భర్తల మధ్యలో ఎలాంటి గొడవలు రాకుండా ఉన్నప్పుడే వారి పిల్లలు సైతం ఉన్నత సంతానంగా ఎదుగుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ స్వామిదాస్, పాస్టర్ రవి కుమార్,పాస్టర్ మార్క్ పాల్గొన్నారు.

## రాకేష్‌రెడ్డిని శాసన మండలికి పంపిద్దాం



### బిఆర్ఎస్ నేత రేగా

( భద్రాచలం, వాయిస్ టుడే) మే 27న జరిగే నల్లగొండ ఖమ్మం వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి జరగనున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు. మంగళవారం భద్రాచలం లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతు కాదని ప్రభుత్వాన్ని ప్రశంసించే గొంతు గా మారుతుందని అన్నారు. ప్రశ్నించే గొంతులు మండలి లో ఉండాలని అందుకు దీటైన అభ్యర్థి రాకేష్ రెడ్డి మాత్రమే అని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు, భద్రాచలం మండలం నాయకులు ఆకోజు సునీల్ కుమార్, దానియేలు ప్రదీప్, అయినాల రామకృష్ణ, ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఫిల్టర్ ఇసుక రవాణాను అరికట్టాలి

### జోరుగా అధికారుల కనుసైలలో నడుస్తున్న ఫిల్టర్ ఇసుక దందా

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే.21: జడ్చర్ల నియోజకవర్గ లో రాజాపూర్ మండల్ చెన్నవెల్లి, తిరుమలాపూర్, కూచినేపల్లి రయపల్లి, ఈద్గాన్ పల్లి, గ్రామాల శివారులో ఉన్న వాగుల నుండి అక్రమా ఇసుక రవాణా జడ్చర్ల మండలం, ఖానాపూర్ సమీపంలో ఉన్న, ఉదండాపూర్ రిజర్వాయర్లు, రాత్రి సమయంలో, టిప్పర్లతో ఫిల్టర్ ఇసుక చేసుకుని తెల్లవారు సమయంలో, జడ్చర్ల, మహబూబ్నగర్, ప్రాంతాలకు తరలిస్తున్నారు, అక్రమ ఇసుక రావాలను అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు, రాత్రి పగలు తేడా లేకుండా వాగుల్లో కృతిమ ఇసుకను తయారుచేసి టిప్పర్లు డాక్టర్ల సహాయంతో పలు ప్రాంతాలకు తరలిస్తున్నారు . ఎవరు పట్టించుకోవడంలేదని ఆ ప్రాంతాలలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అక్రమంగా ఇసుక రవాణాను తరలిస్తున్న వారిపై అధికారులకు సమాచారం ఇస్తే అధికారులే ఫోన్ చేసిన వ్యక్తుల పేర్లు ఇసుక వ్యాపారులకు చెప్పడంతో గ్రామీణ ప్రాంతాలలో గొడవలకు దిగజారుతున్నారు. తమదైన శైలిలో రాత్రి సమయంలో కిరాయి గుండాలను తె రోడ్ల పైన గస్తీకాస్తు తమ టిప్పర్లకు ఎవరైనా పాత్రికేయులు ఆపి ఫోటోలు తీస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారు రాజాపూర్



అధికారులను కనుసైలలో పెట్టుకొని తమదైన శైలిలో తమ దందాను రాత్రి పగలు తేడా లేకుండా కొనసాగిస్తున్నారు.

చెన్న వెల్లి శేఖర్ రెడ్డి ప్రతినెల ఎస్పీ నుండి కానిస్టేబుల్ వరకు ప్రతినెలా మామూలు అందజేస్తున్నాము మీరు ఎన్ని ఫోటోలు తీసిన ఎన్ని వార్తలు రాసిన దానికి స్పందించే నాథుడే లేదని తన గల్లా ఎగరేసుకుంటూ పాత్రికేయులపై సవాలు విసుగుతున్నాడు మళ్లీ ఎవడైనా మా టిప్పర్లను ఆపితే చంపి పడేస్తామని బెదిరిస్తున్నాడు గతంలో నాపై ఇసుక మాఫియా కేసులు ఉన్నాయి కేసులు మాకేమో కొత్త గాదు ఎవడైనా వస్తే నరికేస్తామని దీటుగా సవాళ్లు విసురుతున్నాడు.

జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం ఆరు మండలాలు ఉన్నాయి మండలానికి ఒక ఇస్కామాఫియా డాన్ లు ఉన్నారు పాత్రికేయులపై దాడికి కాకుండా చంపి అదే వాగులో పాతేస్తామని కూడా సవాళ్లు విసురుతున్నారు మరి వారి వెనకాల ఎవరి హస్తము ఉందన్నది పాత్రికేయులకు అది ఒక ప్రశ్నగా మారింది.







## దేశంలో సాంకేతికతకు ఆద్యుడు రాజీవ్ గాంధీ

మక్తల్ మే 21 వాయిస్ టుడే ప్రతినిధిబీ భారతదేశంలో సాంకేతికతకు ఆద్యుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కొనియాడారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... దేశంలో టెక్నాలజీ పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అని, ఆయన కృషి ఫలితంగానే కంప్యూటర్ రంగంలో భారత్ అగ్రగామిగా నిలుస్తోందని, ముందుచూపుతో కంప్యూటర్ రంగంను పరిచయం చేశారని అన్నారు. ఆయన స్పూర్తితో మరింత అభివృద్ధిలో తీసుకుపోయేందుకు కృషి చేయాలని కోరారు.

### కెంచెమ్మ, కర్రెమ్మ జాతరల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి..

మఖ్తల్ పట్టణంలోని కేశవనగర్ లో కెంచెమ్మ, కర్రెమ్మ జాతర సందర్భంగా ఆలయాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు బోనాలతో అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే నివాసంలో మాగనూరు జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేతలు ఆనంద్ గౌడ్, కావలి తాయప్ప, ఆడెం శ్రీనివాస్, నాగరాజ్, కావలి రాజేందర్, ఓబ్లేశ్, కల్లూరి రవికుమార్, చెన్నయ్య గౌడ్, శ్రీనివాసులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 21) కొమరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వరస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన కానిస్టేబుల్ వీరన్న కుటుంబానికి ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో చెక్కు రూపంలో 4,00,000/- రూపాయల నగదును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.ప్రభుత్వం తరఫున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు,సభ్యులు సుధాకర్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి,జూనియర్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.




## కులగణన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్య రావు డిమాండ్

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే.21: పాలమూరు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ కులగన వర్గీకరణ తర్వాతనే జరగాలని ఎలక్షన్ నిర్వహించాలని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సందెం సూర్యారావు, డిమాండ్ చేస్తున్నారు మంగళవారం బీసీ సామాజిక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగణం తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించాలని కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ నిర్వహించారు. నేడు కులగుణం డిక్లరేషన్ అంశంపై ఎలాంటి స్పందన లేకుండా స్థానిక సంస్థల ఎలక్షన్ జరుపుకోవాలని చూస్తున్నారు ఇది అన్యాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఉన్న బీసీలను సామాజిక న్యాయం చేస్తానని ప్రకటించి కర్ణాటక ముఖ్యమంత్రి బీసీ ముద్దుబిడ్డ సిద్ధరామయ్యతో తెలంగాణ ప్రకటన దయచేసి తెలంగాణ రాష్ట్ర బీసీ ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కులగన వుసే తుత్తలేరు స్థానిక సంస్థల ఎలక్షన్ లో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్ధతిని అవలంబిస్తూ బీసీలకు అన్యాయం చేయాలని భావిస్తే స్థానిక సంస్థల ఎలక్షన్లలో తగిన సమాధానం బీసీ బిడ్డలు తగిన సమాధానం చెబుతారని అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ దృష్టిలో పెట్టుకొని సామాజిక న్యాయం అంటే ఇతర పార్టీల నుండి రెండేళ్లకు పదవులు కాంట్రాక్టర్లకు ఇవ్వడమే సామాజిక న్యాయమా అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న జితేందర్ రెడ్డిని పార్టీని మారి కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం కూడా లేకుండా క్యాబినెట్ హోదా కల్పించడం . చిన్నారెడ్డి. ప్రత్యక్షప్రత్యక్ష ఎన్నికల్లో నేను పోటీ చేయలేని చేతులెత్తేసిన ఆయనను పదవులు ఇచ్చి గౌరవించడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులు కష్టపడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెస్తే వారికి కనీసం మర్యాద కూడా ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా బీసీ సామాజిక వర్గం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు మహేందర్, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.